The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైదరాబాదు (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥ చందా రూ ౬-౦-౦
అర్థ ,, ,, ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn. MONDAY 3.9.1934

ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ | శా. శ. ౧౮౫౬ శ్రీ భావనామ సం॥ శ్రావణ బ॥ ౧౦ సోమవారము ౨౭-౧౧-౪౩ ఫ. | సంచిక ౩౩

నిరుద్యోగ రాక్షసీ సంహారము.

(ఏకాంక నాటకము)

[శ్రీకరిదెడు హేమాద్రి సత్యనారాయణరావు, సికింద్రాబాదు, దక్కన్]

ఇందు వచ్చు పాత్రలు

నిరుద్యోగరాక్షసి—రాణి
మూఢగౌరవము—మంత్రి
సోమరితనము—, పరవిద్య— } యోధులు

విజ్ఞానము—రాజు
హితోపదేశము—మంత్రి
సకలవృత్తులు—, [illegible]—, మాతృవిద్య— } యోధులు

౧. వ రంగము.

రాణి—మంత్రీ! మూఢగౌరవమా! దైవకృపచే యిటీవల కొలదిదినములందే మనము పెక్కుదేశముల నాక్రమించుకొని నిరంకుశముగ పరిపాలించుచున్నాముగదా! ఆహా! మన యదృష్టమే యదృష్టము. అస్మదీయ రాజ్యము హిందూదేశమునందు సహితము దినదినాభివృద్ధియగుచున్న దియని మొన్ననే నీవు చెప్పితివిగదా! దీనిచే సోమరితనము, పరవిద్య అను నిర్వక్రపరాక్రము లగు మనయోధులు అస్మదీయ రాజ్యంబును విశాలపరచుటకై విశ్రాంతిరహితులై కృషిసల్పుచున్నారని వేరుగా చెప్పక తెలియుచున్నది. భళి! సెంటిమంత్రి, సోమరితనమునుబోలు యోధులు ఉండునంతవరకే కొదవయును నా కొదవలేదు. ఎట్టివిశాలవంతమైన దేశమునైనను క్షణమాత్రమున జయించుటకే గల వీరాళ్యులు [illegible] ప్రతాపవంతులు ఏరీ? వీరలు [illegible] ప్రత్యేకించి [illegible] శక్తియుతులను నాకు తెలియపఱచి నన్నానందింపజేయుడు.

మంత్రి(మూఢగౌరవము)—రాజ్ఞీమతల్లీ! తమదేశ వర్ణమందు సత్యమీయశ్లాఘనీయమందెవరి పెక్కుడు నన్ను గోరియుందురు. కాని ఆత్మప్రశంసయనుచితమగుటచే నది నాకిష్టముకాదు. భవదాజ్ఞాయిగుటచే యిప్పుడు నేను నా స్వశక్తిని చెప్పుకొనవలసివచ్చినది. వినుడు అనేకజనులను భిక్షాటకులుగా నొనరించుకొరకు కారణుండను నేనే. జీవనోపాయములగు వృత్తులనేకము లుండినను పెక్కురు విద్యావంతులు నాచే ప్రేరేపింపబడినవారగుటచే నా అజ్ఞయందై „హీనవృత్తి కఠిన వృత్తి గౌరవహాని" యని తలంచిరదు ఇట్టితలంపులు పుట్టినతక్షణంబున నుశాగ్రమతియగు మనసోమరిపోతు వారి నావరించి తన దాసులనుగా నొనర్చుకొనును మూఢగౌరవమును నేను నాచె చిక్కినవారిని కూడుంలేక మాడించివైచెదను ప్రోచినవృత్తులనేక ముల పోటనున్న గొట్టించినది నేనె, విజ్ఞానహితోపదేశాది పరిపంథి ద్వివయయోధులుచేరవ స్వరూపుండను నేనే అంతయేల, ప్రస్తుతము తండోపతండములుగ విద్యావంతులను తమ ప్రముఖమునకు లోబడజేసినది నేనె.

రాణి—పదివోత్తమా! నింటిప్రథానిగల్గుట నాభాగ్యము నీ వినుపమునకే నే ననందానందసంభరిత హృదయురాలనైతిని. సేనానియగు సోమరిపోతా! నీశక్తి కొంచెము తెలియబఱపుము.

సోమరితనము—మహారాణీ! మంత్రివర్యుని యాజ్ఞ బహులెవ్వారు తక్షణమే నన్నారాధించెదరు. అందుచేతనేను వారినందఱు మెలకువ, విజ్ఞానాదులను బోగొట్టి, యజ్ఞానాంధకారమున బద్ధులోసి, దుర్బలత్వమును ప్రసాదించి, యింటుక పనిచేయవలయునన్నచో గొప్పకలసట నుగల్గించెదను అనేకభూస్వాములు నన్నారాధించువారలగుటచేతనే వారి ధనమంతయు మర్యాయమగుచున్నది పెక్కురు విద్యార్థులు నన్ను గొలుచుచుండుటచే పరీక్షాసాగరమునిది గడితేంక అందే ఎ.మనువిగితేలుచున్నారు బహుజనధనికులచే పూజింపబడు నిష్టదేవతను నేనే. యింతయేకాక స్త్రీజనులకేసల నా పాపానాధులై యున్నవారు యిట్టి అవక్రమీక్రమాన్వితుండగు నేనుండ తమ ప్రభుత్వము శుక్లపక్షచంద్రుని భంగి క్రమాభివృద్ధిగాంచుటకు సందియము సంశయముకలదని తలంచుము నిరుద్యోగ నామక రాణీ — మనిశ్చితమ్ముపాణీ

రాణి—భళీ! సేనాధిపా నీనిపద్యక పరాక్రమవంతుండవు. హే పరవిద్యామ్యాన వీరవర్యా! నీమహిమనొకింత చెప్పుము,

పరవిద్య—తల్లీ! నా సేవను [illegible] [illegible] ఫించి, బాలలమును తెలుగుకొనగోరినందుకు నేనెంతయు కృతజ్ఞుడను చిరంజీవిని నాకేకి పర్ణశాలిక మైనది. ప్రస్తుతము భరతఖండమునొక్కమారు సింహావలోకనమొనరించి చూచినచో నసంఖ్యాకులు నాకు లోబడినవారని తేటపడగలదు త్రవయింటిమాల సెంటుగ నిటాడు యితరదేశముల చూచిపోవునట్లు నా వశవర్తులగువారు తమ మాతృభాషల విడనాడి నన్నే ఆరాధించెదరు. నేను బహుజనులను నా రొండుబట్టీయందుంచుకొని అన్నములేక అల్లలాడించుచున్నాను యిప్పుడిప్పుడు మన రిపువర్గమునందలివారు కొందఱు మాతృభాషక్తి విద్యయత్యవసరంబులని హితోపదేశమొనరించుచుండినను నేనా మాటలను వెడచెవిని బెట్టించుచున్నాడను. తమ ప్రభుత్వము నరిబలానిరముగా నొనరించుటకై ప్రీతరణమదిని శక్తివంతవలేక పాటుపడు విశ్వాసపాత్రుడ నేనని నమ్ముడు. మీమందరము భక్తిశ్రద్ధలతో కృషిసల్పుచుండునంతవరకు తమ కథయేమి నిరుద్యోగ రాజ్య భూపాలిక— విజ్ఞానధ్వంసి

రాణి—యోధశ్రేష్ఠులారా! మీవంటి వీరాధివీరులుగల్గియుండ నాకు భయమేమి! కాని మన అహితులు సామాన్యులు కారు ఇక కొన్నిదినములందే నాతోమన పైదండెత్తి వచ్చెదరని గూఢ చారులు చెప్పగావింటిని అంతవే మీరెప్పుడును యుద్ధసన్నద్ధులై యుండవలెను (మంత్రి)

అందరు—

సీ విజ్ఞానచతురంగ విష్ఫవియనిమూఢ
గౌరవంబను మూర్ఖత గల్గియుండ
పనియను మాటను వినిన మాత్రంబున
విసుగు కల్గించెడి వీరుండ
మాతృవిద్యల మాన్పి యితరవిద్యల నేర్పు
పరవిద్య మనతోడ బలుగుచుండ
పెక్కుదేశము అవి క్విక్రమంబున నేలు
ఘనవిరుద్యోగ రాజ్ఞీమతల్లి
తే. గీ. నిను పాటి యగుజమణి లోకమందు
లేకుండునేల నిక్కంబు లేదులేదు
వైరిజనగర్వ సంహారి వీరనారి
యో! నిరుద్యోగ రాజ్ఞీ పాహిపాహి

రాణి—వీరవర్యులారా! మిక్కిలి సంతోషమాయినది. ఇప్పటికి చాలసేపైనది సభచాలింతము

(అందరు నిష్క్రమింతురు)

౨వ రంగము

రాజు—[విజ్ఞానము] సింహాసనము పై కూర్చొనియుండును. మంత్రిహితోపదేశము యొకప్రక్క నతనియోధులు పీఠములపై కూర్చొనియుందురు

రాజు—[విజ్ఞానము] హితోపదేశ సచివాగ్రేసరా! యోధవర్యులారా! నాడెందమిప్పుడత్యంత చింతాకులమై యున్నది. క్షాత్రవియగు నిరుద్యోగరాక్షసి తనయోధులగు మూఢగౌరవము, సోమరితనము, పరవిద్యల సహాయముచే, ముఖ్యముగ, స్వవిద్యా విజ్ఞానవంతులగు నా రాజ్యమునంతయు నాక్రమించి ప్రజలనంతటిని తనప్రభుత్వమునకు లోబడజేయుచున్నది. [illegible] వారలపాలయినవారమెల్లరు [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] ర క్షణము.

మంత్రి—విజ్ఞాన ప్రభువర్యా! కొంచెము [illegible] మిక్కిలిగనుగ తెరుగుడు వర్ణవ్యవస్థలనుబట్టి ప్రతివారును కర్మల నాచరించుచున్నది. హితోపదేశమును నమ్మినవారు బయలుదేరి „కులవృత్తి" మానరాదని యుపదేశమొందిరి. కాని పాపము వలెనే వృత్తులను విడనాడినవారలు నర్వవృత్తులయందు ప్రవేశించుచున్నారు. కాని విదినములందుండే వృత్తివిద్య ప్రధానవిద్యగా బోధింపవలెనుగదా. ఇతరభాషలు నేర్చినను మాతృభాషయందు వెనుకబడరాదు. ఇట్టివిధముగా అహితయగు నిరుద్యోగరాక్షసి సంహరింపబడి మనరాజ్యమంతయు మనకే రాగలదు. చింతయేల?

సకలవృత్తులు—విజ్ఞానభూపాలా! యిప్పుడిప్పుడు ప్రజలకెల్ల జీవనోపాయ క్షేమమార్గముగ నెంచి, కొంతమందికి సకలవృత్తులందు ప్రవేశించి నన్నారాధించుచున్నారు. మనకు శీఘ్రకాలములోనే విజయము చేకూరును.

[illegible]—దేవా! నేనిప్పుడు అనేకజనుల సోమరితనముపట్ల గొప్ప జాగరూకతను గల్గించుచున్నాను. తమ సోమరితనముచే ధనమంతయు దుర్వ్యయమగుట గాంచి అనేకధనికులు నన్నారాధించుచున్నారు అందుచే జయము తప్పక మనపట్టునుండుటకు ఇంచుకేని సంశయము లేదు.

మాతృభాష—అజ్ఞాతవిదిరమార్తాండ ప్రభువర్యా! భరతఖండ నివాసులిప్పుడు జాగరూకతగల్గినవారలై యితరభాష లెన్ని నేర్చినను, నాకత్ర్యప్రాముఖ్య మొసగుచున్నారు. దినపత్రికా, వారపత్రికా, త్రైమాసిక, పక్ష, మాసపత్రికలు అనేకములు మాతృభాషలందు వెలువడి నాకళ్యాణము గూర్చుచున్నవి వైరిజనులను ఖండించి భరతఖండమున మన ధ్వజపతాకమును స్థాపించు శక్తి మనకు గలదని చెప్పుటకు నేనెంతయు సంతోషించుచున్నాడను.

మంత్రి—దివ్యప్రభావా! మనసుభటులు బల్కినమాటలు వింటిరిగదా! యుద్ధమునకై నేను పరఅసన్నాహంబుల చేర్పాటినను. తమయాజ్ఞయైనచో నిమిషమాత్రంబున విపక్షచతురంగబలంబును శౌర్యవిహీనము గావించి వచ్చెదను.

రాజు—యీవాక్యంబులువిని నాకత్యంతోత్సాహ ధైర్యములు గల్గుచున్నవి. „అస్మదనుగ్రహంబునంబొందుటు" మీరు తెలిసినచో శీఘ్రముగ మనము రేపే మనశత్రువులపై దండెత్తవలెను. ——అందరు—చిత్తము

(నిష్క్రమింతురు)

౩వ రంగము

(ఉభయపక్షముల సైనికులు బారులుతీర్చి సాయుధపాణులై నిల్చియుందురు)

మంత్రి—[మూఢగౌరవము] ఓహో హితోపదేశమంత్రీ! మీ రాజునకు మీకు ఎంత ధైర్యము కల్గినది? మమ్ములనోడించుట మీకుసాధ్యమా! దావాగ్నికి తృణమొక లెక్కయా? శీఘ్రముగ యుద్ధసన్నద్ధులై మీమీబలములను జూపుడు! రండు! తెగిపడిపోకి చూచెదను.

మంత్రి—[హితోపదేశము] మూఢగౌరవ! నిష్ఫలవచనములు నేనెఱుగనివి కావు వ్యర్థప్రలాపములతో ప్రయోజనమేమి ధర్మము మనపక్షమున గలదు యుద్ధమున రండు బలమున్నచో మీ ప్రాణముల గాపాడుకొనుడు

(రెండుపక్షములవారు చాలసేపు పోరాడుదురు. నిరుద్యోగ రాక్షసి పక్షమువారు తెరలోనికి తరిమివేయబడుదురు. విజ్ఞానరాజు పక్షమువారు „విజ్ఞాన ప్రభూభవ" యని కేకలువేతురు

తెరపడును

కళాశాల పాట

(కవికొండల వెంకటరావు)

ఉ. అదిగో శ్రీయుతగౌతమీ విలస నం
  భాసిత గాలిక్ దరిక్
వదలక లేని సిరంగమాలికలతో
  వారాశినిం బోలుచుక్
మదమూక్ గూర్చెదు వంత జొదుకుచుకల్
  బొందమ్ము చందాన నో
ప్పుదమై పచ్చని కుట్టుకుదల
  స్సిరిదండల్ గావెడిక్

సీ. పదిరేను పదియాఱు వచ్చిరాని వయసు
  వడక తొల్కాడ విందడుగులిడితో?
మానాగుచిమాపాల శేవృలొలుక సి
  గాద వశ్యాఖ్యరసంబు గొంటో?
పాడుసోకించుక వృష్టి పాడనూపి పురణించు
  కరివి వియ్యొడనందు తలపుగంటో?
వవరసామోద మూర్ధవళోధ కడలింటం
  గవయుచో భావ సుజ్ఞానితైతో?
స్ఫురితగీల్కల్పి మతిస్ఫు వనులొవృ్ప
అలకింపుమ శీల విశాల శాల
హీనవెలది తుందిలమిలింద బృందచలిత
మందరారవిందమున పాట సందడింప.

పాట—కళాశాల దుతము

ఉత్సాహము

సరలెఱంగ నవుడేను విశ్వ మోహశాస్త్ర క
సితవి శాస్త్రముంచు నెందు చింతవామయుల్లితోక్
మితవిచిలితాక్షియుగళి మేలొసంగను భ్రూకుటీ
ద్రుత మనోహరంబులగుచు దోషరహిత బుద్ధితో
అతవమెప్పు వన్నెలేక చదువుచుండు వేళలక్
మలతిగల్పి పాడుచుండు మద్దులాడుచుండెదక్
ధృతిలఱంగ నినుచేను వృదుకపోల మండలా
కృతములోల దాధిమలకు మెఱుక మెఱుంగు లేట్టెదక్
కతమిశాంత మధురసంకతయలశాంతపరిమళ
ప్రతిధ్వనిప్ప వాదుముతులంగొర నాయకోర్ద నో
క్షితయోగ్య కలాలలాను చుట్టంబట్టదీవన
ప్రకటితూర్పుచుండు నాల్గు వత్సరంబులుక్ సఖా!

సీ. అదె! మతిదిగురు పైవదిగో! ప్రశ్నగాధ
  వదెయదే! చీమ చింతాకుకొనలం
గాయమున్నది గందుకోయల జకిరంట
  మేయుచున్నది కంచిమేఁక తెలంగు.
కాదుకో! అది సాంధ్యకాంత కాకోకమాడి
  విశ్వలప్రభవింక విన్వాటిల్లు
యువనసోపితి మత్సరవాప్తి తెలిగించి
  పిలుచు విద్యాలయవిధవ మెుక్కి!
అగుసు! వాకిటంగోరింట విరుసలివిగో
అదె సకలగుణసంతేంగ భృవుల తొత్త
లిదుగో! వత్సలు! ఇదుగో! సద్గుణులు! అది గో
ఖరగను జయఘంట! ఇదె! చక్కనిప్రబోధ

మ. అనుగుంజెల్మి నొకండు దావి నిను వా
  సక లాడుచున్నాడు రూ
పెనయుక్ గొండొకయాసవాలుగని జ
  పిళ్ల బేసుకొంచుక్ ,,ఓహో
యని నిన్నుక్ గుళలంబుదానడిగి ప
  క నిల్పియున్నాడు శ్రీ
తను జాతేటికి? వావి పిన్నతన మం
  దరవిశాల యూహింపవే.

కం. ఆశీర్వదింపు మతినిక్
  ఆశీర్వాదంబువడయు మాతని చూడ్కిక్
  ఆశీష వదనము శాదే
  అశాంత దరస్మితంబు నప్పటిమదియే

కం. ఇతరుల్ లేరిట నెవ్వరు
  జతగా నివసించుగిలనే జట్టుగొని రస
  ప్లుత చిర భావానందా
  మృతము కళాశాలయితము సెసఁగింపుడెదక్.

భగక్‌లాల్ నారాయణ్ జి అత్తరు వ్యాపారము

మష్లీకమాక్ హైద్రాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరు తైలములు అగరుబత్తీలు కుంకుమపూవు చారుసబ్బులు జర్ద మొదలగునవి అమ్మబడును.

గ్రంథపత్రికా విమర్శనము

మాతృభారతి

ఇది యొకసచిత్ర లిఖిత మాసపత్రిక హైద్రాబాదు నగరమున మల్లాపల్లియందలి బాలికల ఉన్నతపాఠశాలలో చదువు విద్యార్థినుల వ్యాసరచనాశక్తికి వికాసము కొంచెం చేయు నుద్దేశ్యముతో ప్రారంభింపబడినది. దీనికి సంపాదకుడు చిలుకు వేంకటకేశవయ్య బి ఏ గారు. వీరికి విజ్ఞానసామర్థ్యములు గోలకొండ పత్రికద్వారా మా పాఠకులకు సుపరిచితములే.

ఈ పత్రిక యొక్క ఆగస్టు నెల సంచిక మా వద్దకు వచ్చినది. ఇందు చిత్రములు మనోహరముగా నున్నవి. నవీనగుణ చంద్రోదయము ప్రత్యేకముగ ప్రశంసింపదగినవి. ఒక ప్రిమెట్రికు విద్యార్థిని శ్రీరాముని పట్టాభిషేక భంగమును గూర్చియు, మరియొక ప్రిమెట్రికు విద్యార్థిని దమయంతిగూర్చియు వ్రాసినవృత్త వ్యాసములును గద్య ఒక మెట్రికు విద్యార్థిని సంస్కృతములో వ్రాసిన వ్యాసము చక్కగానున్నది. శ్రీయుత చిలుకు వేంకటకేశవయ్యగారి మొదట అలిస్పులిఖించి యున్నారు. శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారు పూజాఫలవిశ్వవిద్యాలయము నిర్మాణ వ్యాసము వ్రాసియున్నారు. వ్యాసములన్నియు ఉన్నతపాఠశాలా విద్యార్థినుల శక్తి వికాసమునకు తోడ్పడునంత చిన్నవిగానున్నవి. సంపాదకుడు చిలుకు వేంకటకేశవయ్యగారే వ్రాసిన ,భగవత్స్వరూప, మను గద్య వ్యాసము రంజకముగనున్నది.

సంపాదకీయమందు చెప్పబడిన వస్తుమార్పులు గౌరవింపదగినదే. వ్యాసములనుబట్టికూడ పత్రిక సర్వవిధముల ప్రోత్సహింపదగినదేయని స్పష్టము గాక మానదు. ఈ పత్రికయందు ప్రకటింపబడు గద్యపద్యములు వారిపాండిత్యప్రకర్ష ప్రకటనోద్దేశ్యములుగాక విద్యార్థినీజన మార్గసూచకములుగ మాత్రమే నుండుట యుక్తము [illegible]ంపదగినది.

ఆంధ్ర విద్యార్థి

,,ఆంధ్రవిద్యార్థి'' యొక్క మొదటిసంపుటము మొదటిసంచిక మాకుచేరినది. ఇది ,భా[illegible] [illegible] [illegible]టకు విద్యాభివృద్ధికి తోడ్పడుటకు బయలుదేరిన మా[illegible] [illegible] పత్రిక. సంపాదక మహాశయులు ఈపత్రికయొక్క ప్రయోజనమును [illegible] విద్యార్థుల ప్రత్యేకావసరములను తీర్చునట్టి వ్యా[illegible] [illegible]టలను ప్రత్యేకించవలెనని ,,ఈసమయమున [illegible] తెలుగు విద్యార్థులందరు అభిమానింపవలెను'' మాకు [illegible] [illegible] చేరిన మొదటిసంపుటము మొదటిసంచికలో [illegible] [illegible]క కేయూ సౌశీల్యము సంగ్రహించిన వ్యాసమున్ను, ఆంధ్రదేశ[illegible]ంగు విద్యాల చమును గూర్చిన వ్యాసమున్ను, ,,శిక్షాశాస్త్ర సుదేష్ణ'' యను వ్యాసమున్న గద్యవ్యాసములందు, విషయభాగమునకు ప్రాముఖ్యతవహించినవి. శ్రీయుత బుర్రా శేషగిరి రావు, యం, ఏ, పి. హెచ్ డి., (విజయనగరం) గారు ఆశీర్వచనములో [illegible] [illegible]చిన సూచనలు అనుసరింప బడినచో ,,ఆంధ్ర [illegible] [illegible]ర్థి'' కి జయము నిశ్చయము.

పత్రికలభించు విలాసము — ఆంధ్ర విద్యార్థి కార్యాలయము. గుంటూరు

ఈపత్రిక ప్రతినెల ౧౫వ తేదీన ప్రకటింపబడును. ఉపాధ్యాయులతో సహా సంవత్సరమునకు చందా రూ ౧-౮-౦ విడి సంచిక వెల [illegible] అణాలు.

సమకాలికాభిప్రాయములు

గోలకొండ పత్రిక: కవుల సంచిక.—

నిజాము రాష్ట్రాంధ్రుల ద్వైవార పత్రిక యగు గోలకొండ పత్రిక ప్రత్యేకముగా కవుల సంచికను ప్రచురించి తెలంగాణ కొంతయు అభినందించ వలసియున్నది. ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచికను, కృష్ణాపత్రిక సంక్రాంతిసంచికను గృహలక్ష్మి దసరాసంచికను అయా పండుగ సమయమున ప్రచురించుట మనకు ఎఱుగుదుము. కాని ఇట్లు ప్రత్యేకముగ ఒకప్రాంతమునందలి కవుల సంగతి తెలుపుటకు సంచిక ప్రచురింప సమకట్టియు, ఆసంచికను ఆకవుల కవితకు ప్రకర్షభూమిగ చేయ తలపెట్టియు చేసిన ప్రయత్నములు ఇదివఱకు ఏ తెనుగుపత్రిక విషయములోను మనము వినియుండలేదు. ఈరీతి యుద్యమమునకు గోలకొండ పత్రిక మార్గదర్శకమగుచున్నది. పురాతన కవుల విషయములనుగూర్చి సమకాలిక చరిత్రలు లేకుండినందులకు మనము నేడెంతయు వగచుచున్నాము. వగచుటయే కాని నేటికవులను గూర్చిన చరిత్ర భావి సంతతివారికి తెలుపుటవిషయమున మనము విచారించని శ్రద్ధమూకట లేదు. ఇదియొంతయు తెగడదగినది. ప్రతీపు ఆంధ్రప్రాంతమున గల నేటి తెనుగుకవులను గూర్చి శ్రీరాజా మంత్రిప్రగడ భుజంగరావుగారు తమకుమార్తె వివాహమహోత్సవమున పురస్కరించుకొని ప్రచురించిన హైమవతీ పరిణయమున కొంత వివరింపబడినది. నిజాము రాష్ట్రపు నేటి తెనుగు కవులనుగూర్చి అట్టివివరములు తెలిసికొనగల గ్రంథమేదియు లేదు. కపటి దీపావళి పర్వ సందర్భమున ప్రచురింపబడు గోలకొండ పత్రిక కవులసంచిక ఈలోపమును చాలవరకు తొలగింపగలదని నమ్ముచున్నాము. నిజాము రాష్ట్రము నందలి ఆంధ్రసోదరులెల్ల ఈసంచిక విషయమై పూర్ణముగ సహకరించుటకు అగున్నట్లు సాయపడి ఆంధ్రాభ్యుదయమునకు యథాశక్తి తోడుపడగలరని ఆశించుచున్నాము.

ఆంధ్రభూమి

జాబులు

ఆంధ్ర మహా సభకు కొన్ని సూచనలు

(గంగరాజా రఘునాథరావు)

సింహావలోకనము

నిజాం రాష్ట్రమున ఆంధ్రోద్యమము ప్రారంభమై నేటికి ౧౨ సంవత్సరములైనది. ౧౩౩౧ ఫసలీ ప్రాంతమున హైదరాబాదు నగరమున యుత్సాహవంతులగు కొందఱు ఆంధ్రప్రముఖులు ఆంధ్రజన సంఘమును స్థాపించి ఈయుద్యమమునకు పునాదివేసిరి. మ రా శ్రీ. మాడపాటి హనుమంతరావు, వద్దికొండ నరసింహారావుగార్ల ప్రచారముచేత కొన్ని మాసములవిమ్మట హనుమకొండలో శాఖసంఘము స్థాపింపబడెను. ఇంకను పెక్కుసంఘములు స్థాపింపబడ నుండుటచే వీనినిర్వహణమునకై కేంద్రసంఘ మవసరమయ్యెను. అందుచేత ౧౩౩౨ ఫ లో కేంద్రసంఘము స్థాపింపబడెను. ఇంకను పెక్కుసంఘములు స్థాపింపబడనుండుటచే వీనినిర్వహణమునకై కేంద్రసంఘ మవసరమయ్యెను. అందువలన ౧౩౩౨ ఫ. లో కేంద్రసంఘము స్థాపింపబడెను. ఇట్టి తీర్మానము హనుమకొండయందు జరిగిన సమావేశమునందు గావింపబడినట్లు నాకు జ్ఞాపకముగలదు. ఈకేంద్రసంఘమునకు రావుబహాదూరు పామల వేంకటరెడ్డిగారు అధ్యక్షులుగను, మాడపాటి హనుమంతరావు పంతులుగారు కార్యదర్శులుగను, ఎన్నుకొనబడిరి. ౧౩౩౫ ఫ లో జోగిపేటయందు ఆంధ్రమహాసభ జరుగువఱకు అనగా కేంద్రసంఘముయొక్క ఆఖరుదైన సమావేశమువఱకు శ్రీ పామల వేంకటరెడ్డిగారే అధ్యక్షులుగా నుండిరి. స్థాపనతేదినుండి నేటివఱకు హనుమంతరావుగారే కార్యదర్శులుగ నున్నవిషయము మనకు తెలిసియేయున్నది.

కేంద్రసంఘము ఆంధ్రోద్యమ ప్రచారము గావించుటకును, చారిత్రక పరిశోధనలు జేయుటకును, విద్యాసంస్థలకు తోడ్పడుటకును, విద్యార్థుల ప్రోత్సాహపరచుటకును విజ్ఞాన ప్రచార నిమిత్తము స్థాపింపబడెను. ఈసంఘమునకు పూర్వమునుండియుకూడ రాజకీయములతో సంబంధములేదు. ఈ కేంద్రసంఘ ప్రోత్సాహముచే ప్రథమమున ప్రతిజిల్లా ప్రధాన స్థలములయందు సంఘములు నెలకొల్పబడెను. గ్రామసంఘములును, ఆంధ్రభాషానిలయములు ఇంచుమించు ౧౦౦ స్థాపింపబడెను. కొందినములలోనె ఆంధ్ర ప్రాంతమున ఉత్సాహము తాండవింపసాగెను. కేంద్రసంఘము యొక్క ద్వితీయసమావేశము నల్లగొండలో జరిగెను. తృతీయ సమావేశము నల్లగొండలో జరిగెను. తృతీయ సమావేశము నల్లగొండలో జరిగెను. తృతీయసమావేశము వరంగల్లుజిల్లా మధిరలో జయప్రదము గావింపబడెను. దీనితోపాటు గ్రంథాలయమహాసభ మ. రా. పింగిళి వేంకటరామారెడ్డి దేశముఖుగారి యాజమాన్యమున జరిగెను. అపుడు తెలంగాణమునందలి గ్రంథాలయ ప్రతినిధులు వచ్చియుండిరి. చతుర్థసమావేశము నల్లగొండ[illegible] [illegible] జరిగినది. అచట గ్రంథాలయసభయే [illegible] [illegible] జరుపబడెను. తదనంతరము నే[illegible] [illegible]లకన్న ఆంధ్రమహాసభయే ఉపయుక్తమనుచు అభి[illegible] [illegible] [illegible] జరుగవలెనని ౧౩౩౯ ఫ. [illegible] [illegible] మెదకుజిల్లా జోగిపేటయందు ప్రథమాంధ్ర మహాసభ మ రా సురవరం ప్రతాపరెడ్డిగారి యాజమాన్యమున జయప్రదముగ జరుపబడెను. ప్రభుత్వమువారి వ్యవసాయ, పశు, [illegible] సహకారశాఖల అధికారులు సభయందు పాల్గొని ఆయావిషయములగూర్చి ప్రత్యేకోపన్యాసములిచ్చిరి. ఉన్నతాధికారులు సందేశముల నంపిరి

ద్వితీయ మహాసభ దేవరకొండయందు ౧౯౩౧ సం. లో మ. రా. బూర్గుల రామకృష్ణారావుగారి యాజమాన్యమున జరిగెను. ౧౯౩౨ వ సం. లో మహబూబునగరుజిల్లా షెట్టువల్లియందు తృతీయ మహాసభ జరుపుటకు నిశ్చయింపబడెను కాని ప్రభుత్వము వారి అనుమతి లభించనందున జరుగలేదు

ఆంధ్రోద్యమ ఫలితము

కేంద్రసంఘ ప్రచారమువలన తెలంగాణములోని ప్రజలలో ఆంధ్రభాషాభిమానము కలిగినది గ్రంథాలయములును, బాలకసంఘములును, రైతుసంఘములును, నెలకొల్పుటకు ప్రజలలో ఉత్సాహము జనించినది. ప్రారంభదశయందు పెక్కు భాషానిలయములు స్థాపింపబడెను కారణానంతరములచే అభాషానిలయములిప్పుడు మూయబడియున్నను మరల ప్రచారము జరిగినచో నిలువగలవు. పూర్వమాంధ్రభాషను పాఠశాలలలో జనులు ప్రవేశమునుగా నుండిరి కాని కేంద్రసంఘ ప్రచారమువలన పెక్కుచోట్ల ఆంధ్రభాష గఱపుచున్నారు. స్త్రీవిద్య అభివృద్ధిచెందినది. బాలికలకొఱకు పన్నెండు పాఠశాలలు నెలకొల్పబడినవి. ఈసంవత్సరము ప్రవేశపరీక్షయందు కొందఱు యువకులుత్తీర్ణులైరి బాలుర కాంధ్రభాషయందే మాధ్యమిక తరగతులవరకు విద్యగఱపుటకు ప్రయత్నింపబడుచున్నది సుజాత, గోలకొండ, దేశబంధు, వైద్యక, పత్రికలు వెలువడినవి ఇప్పటికి గోలకొండయే నడచుచున్నది. కొన్ని కులసంఘములు నెలకొల్పబడినవి వానిలో పద్మశాలీ సంఘమువారు మహాసభ జరిపిరి జోగిపేట, దేవరకొండ ఖమ్మము మహాసభలు జరిగినవి ఈవిధముగ గాఢనిద్రయందు మునిగియుండిన ఆంధ్రులను మేల్కొలిపినది మనరాష్ట్రమునందు స్థాపింపబడిన ఇతరసంఘములవలె గాక ఈ సంఘము స్థాపింపబడిననాటినుండి అవిచ్ఛిన్నముగా ఆంధ్రుల పురోభివృద్ధికై యోపినంత కృషిచేయుచు సజీవముగానున్నది దీనికి ముఖ్యకారకులు శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారని చెప్పిన తప్పుకాదు. శ్రీవారి ఏడుతెగని పరిశ్రమవలననే ఈఫలితము కలిగినది. ఖమ్మములో తృతీయాంధ్రమహాసభ జరుపుకొను అదృష్టము కూడ లభించినది. దీనితో గత రెండు సంవత్సరములనుండి కల్పింపబడిన నిర్బంధములవలన కేంద్రసంఘము మందపడినను ఇతరసంఘములవలె మాడ్పడి అంతరించియుండదు. శ్రీవారిపేరు ఆంధ్రోద్యమ చరిత్రకెల్లను స్వర్ణాక్షరములలో లిఖింపగలదు.

నియమావళి

ఇంతవఱకు ఆంధ్రమహాసభకు నియమావళి చెప్పబడలేదు దీనిచే అనేకులకు సభ్యత్వము కార్యనిర్వాహక సభ్యత్వము మొదలగు విషయములను గూర్చి సందేహములు పుట్టుచున్నవని తలంచుచున్నను, ఇదివఱకు మాత్రము భావింపలేదు. కనుక నియమావళి ఇప్పుడు సిద్ధపరచి ఖమ్మము సంఘజరుగు మహాసభయందు ప్రవేశపెట్టవలయును.

కార్యనిర్వాహకసభ

ఇంతవఱకు కేంద్రసంఘమే ఆంధ్రమహాసభకు కార్యనిర్వాహకసభ అయియున్నది ఇతరసభలవలె దీనికి అధ్యక్షులు కార్యదర్శులు, సభ్యులు, ఉన్నారు సభమాత్రము అధ్యక్షులు, కార్యదర్శులు, కలదిగనగుచున్నది. కార్యదర్శులకే సర్వాధికారములు గలవు సభ్యులుజిల్లాలలో నివసించువారగుటచే వారికిసభలకు వచ్చుటకు తీరికలేదు ఉత్సాహముకూడలేదు కార్యదర్శిగారు సుస్వభావులును, దేశహితైషులును, అగుటచే తమ అధికారమును దుర్వినియోగ పరచుటలేదు కనుక కేంద్రసంఘము ప్రస్తుతమాచరణయందుంచిన పద్ధతులనిడనాడి భారతదేశమునందలి ఇతరగొప్ప సంస్థల కార్యనిర్వాహకసభవలెసంస్కరింప బడవలయును. ప్రస్తుతము కార్యనిర్వాహకసభయందు అయిదుగురుసభ్యులుం (అధ్యక్షుడు, కార్యదర్శి కొ) డినచాలును. వీరు హైదరాబాదు, సికింద్రాబాదు నగరములలో నుండువారైనను, లేక నగరమునకు సమీపమున వారైనను, గావలయును, ఎలయన కార్యనిర్వాహకసభ ప్రతినెలకొకమారి జరుగవలసినవిధియై యున్నది సభ్యులుదూరమునయందు వారగుచో సభలకు హాజరుకాజాలరు వ్యయప్రయాసములు భరించజాలరు. కార్యనిర్వాహక సభవారుజరిగిన పనిని పరిశీలించి రాబోవునెలకు కార్యక్రమమును నిర్ణయించుచుండవలయును ప్రజలను ప్రబోధించు చుండవలయును కార్యనిర్వాహక సభవారు దేశసేవాభిలాషులును, త్యాగశీలురును, అగుచో ఉద్యమము జయప్రదముగా నడచును, చెవచో సంవత్సరమునకు కొన్ని నెలలు మహాసభజరుపుటకై సన్నాహములుచేసి సభముగిసిన పిమ్మట విశ్రాంతినొందుచుండుట ఇట్లు జరుగు చుండుటచేతనే మనదేశమున అభివృద్ధికార్యములు నెరవేరక యున్నవి. కనుక కార్యనిర్వాహక సభ్యుల నెన్నుకొనునప్పుడు దీర్ఘముగా నాలోచించుడు సూచించకుండుమని ప్రత్యేకించిన వారల సంఘమునందు చేర్చుకొనవలెను, అటుచేసి, పిదప వా యద్యమాభివృద్ధికై పాటుపడుచుండుట లేదని లోలోన కార్యదర్శియే కాని అధ్యక్షులే కాని గొణుగుకొనిన ఇసుమంతయు లాభముండదేమి

స్థాయిసంఘము

ఆంధ్రమహాసభకు స్థాయిసంఘ ముండుట యవసరము. దీనికి ప్రతిమండల సంఘమునుండి యుసిద్ధరు సభ్యులెన్నుకొనబడవలయును. ఇతర కులు, రైతుసంఘముల నుండియు, ఇతరసంఘములనుండియు, కూడ ప్రతినిధుల నెన్నుకొనవచ్చును. ఈసంఘము అప్పుడప్పుడు సభ్యుల కనుకూలమగునెడల ప్రదేశమున సమావేశము గావచ్చును. ముఖ్యవిషయములగూర్చి చర్చించవచ్చును, మహాసభ జరుగునప్పుడీ సంఘమువిషయ నిర్ధారణసభగామారవచ్చును.

సంఘము (మండల) ముల స్థాపన

ఖమ్మము మహాసభలో ముఖ్యతీర్మానము మండల తాలూకా, గ్రామసంఘముల స్థాపనగూర్చినదై యుండవలయును, ఉద్యమారంభదశయందు సంఘములు స్థాపింపబడెను కాని అవిచ్ఛిన్నములైనవి కనుక, దీని ఆయామండలములకు నొక ప్రతినిధిని మహాసభవారు నిర్ణయించినారు రాబోవుమహాసభ వరకు తమ మండలములో సంఘము నెలకొల్పునట్లు విధించవలయును రాబోవు సంవత్సరమున కార్యక్రమము నూచించవలయును ఆచరణయందు బెట్టని తుమ్మకి తీర్మానములను గావించి గ్రంథసము చేసిన దేశమునకు కలుగు లాభమేమియు లేదు వేయుమనుగుల ఆలోచనకన్న ఒక తులమాచరణ శ్రేష్ఠము కదా

ఆంధ్రభాష

ఆంధ్రమహాసభచే చేయవలసిన ముఖ్యమైన కార్యము ఆంధ్రభాషాభివృద్ధియైయున్నది సభవారివిషయమునకు మనముకొనవిన్నచో కొన్నిసంవత్సరములవఱకు భాష అను గంటకలదు, ప్రాథమిక విద్య ఆంధ్రభాషలోనే బోధించవలెనుయును. ఇట్టివేర్పాటుకదని విద్యాశాఖవారనుచున్నను సంతృప్తికరముగాలేదని పలువురకు తెలిసియేయున్నది, ఆవసరమైన పఠనీయగ్రంథములు ఆంధ్రములోలేవు ఆంధ్రభాషయందు ప్రాథమిక పాఠశాలలో గఱపుటకు ఆంధ్రేతరులే నియమింపబడుచున్నారు రెండవతరగతినుండి ఉర్దూభాష నిర్బంధముగ నేర్పబడుచున్నది, కనుక సభవారు ప్రాథమికవిద్యను కేవలమాంధ్రభాషగా చెప్పునట్లు విద్యాశాఖవారికి విన్నవించవలయును. ప్రతిసాంవత్సరము ఆంధ్రభాషలో లేని పుస్తకములను వ్రాయించవలయును ఉపసంఘము నెలకొల్పి ప్రాథమిక విద్యయందు కలుగు సాధకబాధకములు గావించవలయును పత్రికలలో నివేదిక సిద్ధపరచి విద్యాశాఖవారికి పంపవలయును. గతమహాసభలలో తీర్మానములగువానిగూర్చి గావించిన తీర్మానములను ఇటపరచి ప్రభుత్వమువారికి పంపవలయును.

సాంఘికవిషయములు

దేశమునందు తరుప్రబోధ మేదనురేవందున సాంఘికమగా చారములెన్నియో ప్రబలిపోయినవి. సనాతనధర్మము మాటున ఎన్నియో అక్రమములు ప్రవేశించుచున్నవి. మనపదులు ప్రపద్ధతులనవలంబించుచున్నారు, ఇవి వృద్ధులను వివరీతములుగా గన్పట్టుచున్నవి కనుక మహాసభవారు రెండుపక్షముల వారికనుకూలముగను దేశహితకరముగను నుండునట్లు మార్గమును గావించి ప్రజలాచరించునట్లు ప్రబోధించవలయును. బాల్యవివాహనిషేధముగూర్చియు, వితంతువివాహము, అస్పృశ్యతానివారణముగూర్చియు, గతమహాసభలలో తీర్మానములు గావింపబడినవి ఇప్పుడు వానిని బలపరచుటయే గాక అస్పృశ్యతా పిశాచమును రూపుమాపుటకై తగుపద్ధతి నాచరణయందుంచవలసియున్నది. అంటరానితనము పోగొట్టుటకు హరిజనులతో భోజనము అవసరము గాదు సవర్ణులన్యాయములలో వారిపై కనికరము, వారి సౌకర్యములకై తగు బాటుచేయుటకును, వారికిగల బానిసత్వమూలమైన కష్టములు వారు అనుభవించుకొనుటను అటంకపరచకుండునట్లును, అగ్రజాతులు ప్రవర్తింపవలసియున్నది ఇప్పుడు క్షుద్రజాతి యెట్లుచూచుచున్నామో అట్లే వీరితో ప్రవర్తింపుచున్నచో అంటరానితనము తొలగిపోగలదు, అట్టి ఉద్ధరింపవలెనెగదా

మనలోవింతను వరశుల్కముల పీడ పోవలేదు ఆభువుటకుబెట్టు బంగారముగూర్చిన ప్రశ్న లెంకించవలెను. బ్రిటిష్ప్రభుత్వము వారి పరిపాలనా ప్రాశస్త్యమువలన గతమూడుసంవత్సరములనుండి బంగారము మాయమగుచున్నది ఆయినను నగలవిచ్చి వదలలేదు బంగారము భూరిగా దేశమునుండి మాయమైనందున ఈభ్రాంతిపోలేనేమి నా బంగారము పెట్టుట, కరదక్షిణలోసగుటవలన ఎన్నియోకుటుంబములు అప్పులపాలగుచున్నవి ఋణబాధవలన అభివృద్ధికార్యములు నిలిచిపోవుచున్నవి కనుక ఈ దురాచారమును పెండ్లియందు లంబనకించవలయును వధూవరులకు అలంకారార్థము వారి శక్త్యనుసారము పెట్టుకోవచ్చును. కాని యిది నిర్బంధముండరాదు.

మనరాష్ట్రము మద్యపానమునకు ప్రసిద్ధమైయున్నది ప్రభుత్వమువారాదాయము గోల్పోవునను భీతితో యీవ్యసనమును కల్పించుచున్నారు కల్లుసారాయి వ్యసనము హైద్రాబాదు మాత్రమున వ్రేలుదు తెల్లవారుటలేదు, ముఖ్యముగ బీదజాతులీమద్యపానమువలన క్షీణించిపోవుచున్నారు. కనుక శాకాహారము వ్యసనము కృషిచేయవలసియున్నది.

ఆర్థిక విషయములు

మహాసభవారు ఆర్థిక విషయములలో ముఖ్యముగా శ్రద్ధవహింపదగిన విషయము రైతుల ఋణబాధ సంఘమున నెన్నైనా కంటె రైతులు ఋణముచే పీడింపబడుచున్నారు, దేన్నిల ఇటీవలమాంద్యమ అనావృష్టి పాలైపోయినవి అతో

గ్యశాఖవారు ప్రకటించినగాని [illegible] గావించిరి కాని సంఘమువారుచేసిన [illegible] యుండుట కోరలేకున్నారు. దయామయులగు ప్రభుత్వమువారు దీనిగూర్చి కాపడలు గావించిరి. కాని అంతటితో రైతుల చిక్కులు తొలగజాలవు. ఈ ఆర్థికమాంద్యమున ౧౨ అణాలకన్న హెచ్చువడ్డియుండరాదు షావుకారి రొక్కమునకే తమ అప్పు తీర్చవలయును. ధాన్యము తీసికొనిన బజారుధరల కట్టవలయును కాని ఇప్పటివలె షావుకారి ధరయిన పది రూపాయిలు తగ్గింపుచేయరాదు ప్రాత అప్పులకు వడ్డీ లేకుండజేసి వాయిదాలు నిర్ణయించవలయును.

భూమిశిస్తు విషయమున ప్రభుత్వమువారి మాఫీ లోపగుచున్నారు వారికి కృతజ్ఞత చెల్లించవలసి యున్నది ఈ ద్వైతకారము ముందు సంవత్సరముకూడ కొనసాగునట్లు ప్రభుత్వమువారిని ప్రార్థించవలయును. ఆశాఢ నెలలో ఆయుత్పత్తిక ప్రకటింపబడును కాన మహాసభ జరుగులోపలనే మనకు ప్రభుత్వనిర్ణయము తెలపడును.

ఆరోగ్యము

దేశమునందు ప్రజల చికిత్సకై తగినన్ని ఔషధాలయములులేవు. కనీసము అయిదారు గ్రామములకు ఒక్క ఆయుర్వేద వైద్యుడు ప్రభుత్వమువారిచె నియమింపబడవలయును ఇతనికి రూ. ౧౫ జీతనమును, రూ. ౧౦ లు మందులఖర్చులకును, నిర్ణయించవచ్చును. ఇట్లుజరిగినచో ప్రజలకు కొంతవరకు సహకారమగుటను ఇటీవల ప్రభుత్వమువారిచే కొన్ని మండలములలో ఆరోగ్య శాఖాధికారులు నియమింపబడినారు. కాని వారిసంఖ్య చాలదు పురపారిశుద్ధ్యసంఘములు తాలూకాజిల్లా ప్రధాన స్థలములయందేకాక గ్రామములలోకూడ నుండవలయును. ప్రతిగ్రామములో వనూలగు లోకల్ఫండు ఆ గ్రామమునొక్క పారిశుద్ధ్యము, ప్రాథమికవిద్య, రోడ్లు నూతులు, మున్నగువానికై వెచ్చించునట్లు ప్రభుత్వమువారు శాసనము గావింపవలసియున్నది. ఇంకను హెచ్చు మొత్తము గావలసివచ్చిన పురప్రముఖులు ప్రజలపై పన్నువిధింపవచ్చును. ఇట్టి అధికారముతో ప్రభుత్వమువారు గ్రామసంఘముల నేర్పరచిన అచిరకాలములోనే రాష్ట్రము తేజోవంతము కాగలదు కాన యిట్టివిధానము నొకటి ఆంధ్ర మహాసభవారు గావించి ప్రభుత్వమువారికి పంపుకొనవలయును

ముగింపు

ఇవియేగాక ఆంధ్ర మహాసభ చేయదలంచిన కొన్ని సూచనలు ఈవ్యాసమును ఆంధ్ర మహాసభవారును, కేంద్ర సంఘమువారును, విమర్శనముగా భావించవచ్చును. కాని నేటి దృష్టితో ప్రాయలేదు ఇంతవరకు చేయబడిన కార్యములకు కృతజ్ఞత చెల్లించుటకు వ్రాసితిని. మహాసభలో చేయవలసిన తీర్మానములను గావించుటకన్న ముఖ్యమైనవి. ౧౦ తీర్మానములను గావించి ఆచరణయందుంచవలయుననియే నావిన్నపము ఇందువలన తెలంగాణమునందటను ఆంధ్ర సంఘములను స్థాపించవలయుననియే నాప్రార్థన. మన ప్రార్థనలను దయామయులగు ప్రభుత్వమువారు మన్నింపగలరు మన్నింపనిచో మనము మన మాతృభాషాభివృద్ధికిని, సాంఘిక దురాచారములను రూపుమాపుటకును, నిరంతరము కృషిసలుపవలసియే యున్నది. ముఖ్యముగా మనకిప్పుడు గావలసినది విద్య, ఆరోగ్యము. ఈరెండుపనులు జరిగినచో అనగా ఈ రెండుకార్యములు ఆంధ్ర మహాసభామూలమున జరిగినచో ఇతర సంస్కరణములు సహజముగానే ఆచరణకువచ్చును. దేశమున విద్య వ్యాపించినకొలది ప్రజలలో మేలుకలుగును. ఇట్టి ప్రబోధమునకై కొన్ని సంవత్సరములు ఆంధ్రజన సంఘములు రాత్రి పాఠశాలలు నడుపవలెయును. ఏయుద్యమమైనను వ్యాపించవలయునన్న సత్యము, త్యాగము, అవసరమై యున్నవి. ఇట్టి సేవాతత్పరత ఆంధ్ర ప్రముఖులలో కలుగుగా

గ్రంథదానము

మ. రా. రా గంగాధర శాస్త్రులు, బి. ఏ. బి ఎల్ గారు (ముస్తఫ, జిల్లా ఏలూరు) యావజ్జనులకు గ్రంథదానము చేయదలచినవి యాదిగుల సుదర్శించిన గ్రంథరాజములు తెల్గులో రచియించి అచ్చువేయించిరి.

(౧) నూతన అక్షరాభ్యాసము రకాగితములు నాల్గా పత్రికలపై

[౨] నూతన అక్షరాభ్యాసము రంపుటల ఇంగ్లీషువిశే ౨౦పుటల గ్రంథము తెల్గులో గ్రంథకర్తగారి అభిప్రాయమేమనగా ఆంధ్రదేశములోని రక్షరకుక్షులు కోట్లజనులున్నారు. వారు విద్యాశూన్యులవలన అజ్ఞానందకారము నుండి తొలగివలయునని నూతన అక్షరాభ్యాసము ఈపద్ధతి కొలాల గుణితము చిన్నలెక్కలు సులభముగా గ్రహించు పద్ధతి పటముల రూపముగా బావించినారు.

[౩] నూతనశాస్త్రజ్ఞానము ౨౦పుటలు ఆంధ్రపత్రికవలె. ఇందులో రసాయనశాస్త్రము కరైగా బోధించినారు రసాయనదబట కొలది.

(౪) [illegible]

[illegible]

(౫) హిందూధర్మబోధిని ౧౦౦ పుటలు గ్రంధము. ఉదయమునేచిన పాదాంత్రము పడుకొనువరకు చేయవలసినవి ధర్మవిధులన్నియు స్మృతములుగా వైద్యశాస్త్రప్రకారము, ధర్మశాస్త్రప్రకారము కొన్ని వ్రాయబడియున్నవి ప్రతివిషయమునకు శ్లోకములువ్రాసి దానియర్థము తేటతెల్లముగా తెలుగులో వ్రాయబడియున్నవి

పైపుస్తకములన్నియు వచనరచన సులభశైలి సవిస్తరముగా జదివినాను సుబ్బరావుగారి దేశసేవకునే సెంతయో కృతజ్ఞుడను సదరుపుస్తకములు గోరువారు పై గ్రంథకర్తగారికి రెండణాల ఇంగ్లీషు టపాబిళ్లలు పంపవలయును ఆరేటికట్లు పెట్టి పైపుస్తకములన్నియు రిజిష్టరీ పార్సెల్ చేసి గ్రంథములు పంపగలరు. పుస్తకముల తూనికకు రెండణాల టపాటికట్లు పెట్టవలయును] టికట్లు తక్కువబంపినయెడల గ్రంథములు పంపరు. ప్రతియాంధ్రుడు అందులో ధనాధికులు గ్రంథముల అచ్చువేయించి ఉచితముగా పంచిపెట్టవలయును విద్యార్థిను లు గ్రంథరచన చేయవలయును కాని రెండుపనులు చేయు బాబురావుగారు చేసినందున బహుప్రశంసార్హులు

౨౬ ఆగష్టు ౧౯౩౪) జేడికల్లు (జన్గాం) } — ఇట్లు, గంగుల కాశిరెడ్డి

వెట్టిచాకిరి నిషేధించు గష్తీ

సర్కారు ముబారికు మంత్రియాజ్ఞపై ౧౩౪౨ ఫ. ఆబాన్ ౩౦ వ తారీకునాడు ప్రతిఫలము నొసగక వెట్టిచేయించుటను నిషేధించుచు నొకగష్తీ ప్రకటింపబడెను. ఈగష్తీయందు, వెట్టి యొక్క వివరణము గావింపబడియుండుటయేగాక గ్రామములందు బలోతాదారులకు యినాములెందుల కొసగబడినవో గూడ సకారణముగా విదితపరుపబడెను. ఈగష్తీ మహాఘనతవహించిన శ్రీ నిజాంప్రభువుగారికి తమసంస్థానమునందలి విద్యాహీనలును, అణగద్రొక్కబడినట్టియు ప్రజలపైగల ప్రేమను వెల్లడిచేయుచున్నది. వెట్టిచాకిరి చేయుచున్న బలోతాదారులు తమహక్కులను తెలిసికొని బాగుపడవలయునన్నచో ఈగష్తీని తప్పక చదివితీరవలయును

ఈగష్తీ ప్రాముఖ్యత ననుసరించి ఆంధ్రజన కేంద్రసంఘమువారు దాని నకలును అచ్చువేయించినారు. నిజాంప్రభుత్వమువారిచే ప్రకటింపబడిన వెట్టిచాకిరి గష్తీనకళ్లగూడ అచ్చువేయించియున్నారు. వీని నన్నిటిని చదివి తెలిసికొని బలోతాదారులు తమహక్కులను కాపాడుకొనుటకు ప్రయత్నించెదరని నమ్ముచున్నాము. పై రెండుగష్తీల కొక్కొకదానివెల ఒకపైసా నిర్ణయింపబడినది. టపాసౌకర్యముకొఱకు ప్రతిగ్రామమునుండి కొంతమందికలసి ఎక్కువప్రతులు తెప్పించుకొనినచో లాభమగును. బీదసాదలకై కనికరముగల విద్యార్థులును వీనిప్రతులు నూరునూరు తెప్పించుకొని గ్రామములలో వ్యాపింపజేసినచో మహాఘనతవహించినట్టియు, మహాదయార్ద్ర హృదయులును నగు నిజాముప్రభువుగారి యాజ్ఞల పాలించుటలో తోడ్పడినవారగుదురు.

ఆంధ్రకుటీరము. గుల్బర్గ సుల్తానుబజారు, హైదరాబాదు. ౨౨—౧౧—౪౩ } సు. ప్రతాపరెడ్డి, మా. హనుమంతరావు

వ్యవసాయశాఖ

(హాలికుడు)

౨౦ మొహరు; జేడికల్లు

నల్లగొండ జిల్లాలో చేరిన జన్గామలో లక్ష్మారెడ్డికి రూ [౧౦౦౦] జిరాయితిశాఖ [సర్కారు]వారిచ్చినారని నేను హైద్రాబాదు ఫార్మరు రిసాల [౫] సంచికలో జూచితిని. సదరు లక్ష్మారెడ్డిని ఆమాట అడగగా వారు తనకెవ్వరు రూపాయిలివ్వలేదని నిర్వొరబోయిరి.

తర్వాత పొమళ్ల సీతారెడ్డిని విచారించగా ఆయన తనకు వ్యవసాయశాఖవారు రూ౧౫౦ మాత్రము కూలీలకొరకిచ్చినారని జెప్పిరి. ఆరూపాయిలు దానమా లేక అప్పాఅని అడిగితిని.అందుపై వారు "మాపొలములో కొంతభాగము ప్రదర్శనార్థము (నుమాయిషు) వరిమళ్లు చదరముగా జేసి వానిమధ్యనుండి చిన్నచిన్న సడకులుపోయించవలయునని జిరాయితీశాఖవారు జెప్పిరి. [ఎకరము నేలలో [౨౦] మళ్లు ఒక్కతీరుగా సేయించవలెను] వరిమళ్లపొడుగున నీటికాల్వ ఉండవలయును. ఒక మడిపైనుండి యింకొకమడిపైకి నీరు పారగూడదు.

ఈవిధముగా కాల్వలకు కట్టలకు అయిన వ్యయములు సర్కారువారు భరింతురు. ప్రతిమడిలో ఎంతధాన్యము పండునది, దానికైన ఖర్చులు లెక్కవ్రాసి చూపించవలయును. సదరు రూ [౧౫౦] లు ముందుగా చేతినుండి యిచ్చి హైద్రాబాదున కనేకసార్లు తిరిగితిని. ఇకముందు మా పొలముచుట్టు యినుపతీగ వేయింతురట. ఇనుపనాగళ్లు యిత్తురట. కొన్ని యెరువులు కూడా యిత్తురట. మనరాజ్యములో ప్రతి సడకువెంట ఇదేవిధముగా నుమాయిషు [ప్రదర్శనము] పెట్టుచున్నారు అని నాతో జెప్పిరి.

తర్వాత అక్కడినుండి మోటరుమార్గమున భువనగిరనుండి నల్లగొండకు బోయితిని. ఇక్కడినుండి అక్కడివరకు సడకువెంట అన్నిబోర్డులున్నవి. ప్రతిబోర్డుమీద "సర్కారీ జిరాయతీ నుమాయిషు" అని యున్నది. మూరెడు సజ్జకజ్జ జేసెడు వరిపైరు బొట్టలతోనున్నది. కొంతచే, అంగుళముపొడుగు వెన్ను వెళ్లబెట్టి నేను పిల్లతల్లి నని నవ్వుచున్నది. జిరాయితీ శాఖవారి నిజమైన ప్రదర్శనార్థస్థలము లివియె. గాబోలు! ఈ చెక్కలు సడకువెంట నాటిన ఉద్దేశ్యమేమి?

మహాసభలలో విషయనిర్ణయరీతి

సంశయములగువారికి సూచన

మహాసభలలో విషయములను ప్రవేశపెట్టుటకు ముందు ఏయేచర్చలు జరుగవలయునో ఆహ్వానసంఘమువారు ఈవిషయములో చేయవలసిన కార్యమెట్టిదో, విషయ నిర్ణాయకసంఘము ఎట్లుఏర్పడుట సంప్రదాయమో ఆంధ్రసోదరుల యుపయోగార్థము గోలకొండపత్రిక సంచిక౩౨ లో ౧౦ పుటయందు వ్రాయబడిన "మహాసభలు విషయనిర్ణయము" అను వ్యాసమునందు వివరింపబడియుండుట సూచితిమి.

ఈయంశమున నింకను సందియముకలవారు మాకు వ్రాయవచ్చును- పత్రికాముఖమున గాని సూటిగా వ్రాసినవారికిగాని జవాబు పంపబడును. నిజాంరాష్ట్రములోని మనకు మహాసభలు జరుపుటకై అవకాశములు ఎక్కువ లభించనందున తెలిసికొనదగిన అంశములు ఎన్నియోని కలుగవచ్చును. కనుక సోదరాంధ్రులు సంశయింపక ధారాళముగా వ్రాయవచ్చును. గోలకొండ పత్రికాధిపతులును తమపత్రికయందు ఇట్టివానికి తావొసంగ నంగీకరించియున్నారు.

ఆంధ్రజన కేంద్రసంఘ కార్యదర్శులు } సు. ప్రతాపరెడ్డి బి. ఏ. బి.ఎల్., మా. హనుమంతరావు

స్థానిక వార్తలు

రాకపోకలు

సర్ ఎస్. రాధాకృష్ణగారు, శనివారము హైదరాబాదునగరమునకు విచ్చేసిరి. ఆదివారము మద్రాసుకు వెళ్ళిరి.

—

శ్రీమతి సరోజినీదేవి మద్రాసునుండి కొన్ని దినములు హైదరాబాదు వచ్చియుండి ౨౧ తేదీని బొంబాయి వెళ్ళిరి.

—

[illegible] వరా[illegible] నేడు [illegible] విద్యాశాఖ [illegible] ఖండమునుండి హైదరాబాదుకు తిరిగివచ్చిరి.

—

పోలీసు ఠానాలను, ప్రెంచిగారు దర్శించుట

౨౩ తేదీనాడు రక్షకశాఖ మంత్రియగు [illegible] సర్. [illegible] ప్రెంచిగారు కొత్వాలు బహద్దరు గారితో [illegible] హుస్సేనీఆలం, ఇనాయతుగంజ్, అఫ్జలు గంజ్, [illegible] ధూల్‌పేట పోలీసుఠాణాలను దర్శించిరి.

—

సికింద్రాబాదులో ప్లేగు

సికింద్రాబాదులో [illegible] ప్లేగు [illegible] తెలియుచున్నది. [illegible]

—

మరణము

హైదరాబాదులోని [illegible] ౮ సంవత్సరముల [illegible] ఇనుపఘాటుక [illegible] పడుటచే, [illegible] అఫ్జలుగంజు [illegible] ఉపచారమునకు, [illegible] విషయమునుపారము [illegible] పూర్తికెందినతర్వాత, [illegible] మరణించెను.

—

జనన మరణములు

౧౯ తేదీని ౧౦ జన్మించిరి ౩౫ మరణించిరి ఇం[illegible] ౫ జ్వరమువల్ల ౨ విరేచనాధిక్యమువల్ల ౨౫ ఇతరరోగములచే మరణించిరి

౨౦ తేదీని ౨౨ జన్మించిరి ౧౯ మృతినొందిరి. ఇందు ౮ జ్వరముతో ౧ విరేచనాధిక్యముచే [illegible] ౧౦ ఇతరరోగమువల్ల మృతినొందిరి

—

పోటీపరీక్షలు

మహ్యార్కి సార్వజనిక గణేశోత్సవము సుల్తాను బజారులో గతవత్సరములవలెనే జరుగును ఈ యేటను విద్యార్థులకై పోటీపరీక్షలు పెట్టబడినవి పాల్గొనదలచువిద్యార్థులు ౧౦ సెప్టెంబరు ౧౯౩౪ వరకు కార్యదర్శిగారికి తమ నామములు, వయస్సు, విద్యాభ్యాసము పాఠశాల, చదువు తరగతి మొదలగు వివరములతో [illegible] పంపుకొనవలయును గెలుపొందిన విద్యార్థులకు తగు పారితోషికములొసంగబడును.

పోటీలకై విషయములు

(క) కళాశాల విద్యార్థులకై యుపన్యాసము హిందీలోగాని మహారాష్ట్రములోగాని లేక ఆంగ్లభాషలోగాని

౧ మాతృభాషాప్రాముఖ్యత

౨ బాలకేలుఅవలన సాంఘిక సంస్కారోపయోగము.

(ఘ) [illegible] ఆంగ్లభాషలలోగాని [illegible].

(ఙ) [illegible] సర్వసులభమైన [illegible] (మిడిల్) [illegible] ౩౦౦ దండెములు, ౭౦౦ [illegible] (మెట్రికులేషన్) ౭౦౦ [illegible] ౧౫ సంవత్సరముల [illegible]

(చ) [illegible]

—

తృతీయాంధ్రమహాసభావ్యవస్థాపక సంఘము

పర్యటనలో మరల వసూలైన విరాళములు.

ఇదివరకు ప్రకటింపబడిన విరాళములు. రు ౩౭౧

కమలాపురము (రు. ౨)

శ్రీయుత [illegible] రామారావుగారు ౨

సోమవరపువారు లక్ష్మీపురము (రు.౮)

,, [illegible] వెంకటసుబ్బయ్యగారు ౨

,, [illegible] సత్యనారాయణగారు ౨

,, [illegible] సుబ్బయ్యగారు ౪

శిరిపురపువారు రాజాపేట (రు. ౧౭)

,, పట్వారి వీరయ్యగారు ౫

,, [illegible] కోటయ్యగారు ౪

,, [illegible] లక్ష్మయ్యగారు ౪

,, వాసిరెడ్డి మాధవయ్యగారు ౨

,, [illegible] సుబ్బయ్యగారు ౨

పెదవీరవల్లి (రు. ౧౧)

,, [illegible] నరసింగరావుగారు ౧౧

రెబ్బవరము (రు. [illegible])

,, [illegible] లక్ష్మీనరసింహరావుగారు ౫

—

[illegible] కార్యకర్తల [illegible] పర్యటనను [illegible] మాకు అర్పించుచున్నారు.

భవదీయ
ఆహ్వానసంఘ
కార్యదర్శులు
} [illegible] వెంకటరామారావు,
[illegible]

—

హైదరాబాదులో ప్లేగు

[illegible] నగరములో ఒకడు [illegible] అంటువ్యాధి [illegible] ప్రభుత్వ ప్రకటనవల్ల తెలియుచున్నది

—


విద్యాశాఖ నాజంగారి ఉద్యోగపరిమితి హెచ్చింపు

౨౩ తేదీని

[illegible] విద్యాశాఖ నాజంగారి ఉద్యోగకాలపరిమితి హెచ్చింపబడినదని తెలియుచున్నది ఇంతవరకవి తెలియలేదు,

ఈసంతోష సందర్భమున స్థానిక విద్యాశాఖ [illegible] కలెక్టర్లు ఒసంగబడినదనికూడ తెలియుచున్నది

—



అలీనవాజ్ జంగుబహద్దరుగారి సేవఅవసరము

“ముల్కీ-ముద్యమ” నాయకులగు సయ్యద్ అబిదు హసన్ గారీక్రింది ప్రకటనము చేయుచున్నారు:—

మ. ఘ. వ. నిజాముప్రభువుగారు నవాబుఅలీనవాజ్ జంగుగారిచ్చిన ఇస్తిఫాను నామంజూరు చేసినారనుసంగతి అందరికిని ఆనందప్రదముగ నుండగలదు ఈ విషయమున సర్కారువారు ప్రకటన ఇంకను చేయలేదుగాని తెలిసిన గొప్పవారు చెప్పుసంగతులనుబట్టి వీరిసేవ ప్రభుత్వమువారికి అవసరమున్నదియని మన ప్రభువుగారు ఆజ్ఞాపించిరని వినికిడి

మన ప్రభువుగారు తమ ప్రజలకోరికలను అనుగ్రహపూర్వకముగా స్వీకరించి వారిని కృతజ్ఞతాబద్ధులుగాజేసిన ఈ సంగతివినగానే దేశీయుడు (ముల్కీ) అగు ప్రతివానినోటినుండియు “షాహెూస్మాను చిరకాలముజీవించుగాక” యని జయనినాదము వెలువడును.

ఒకజాగీర్దారుకు లావారిసిమాలుహక్కు

సిద్దిపేట తాలూకా అంగరపల్లి జాగీరుదారుగారికి వారిజాగీరులోని లావారసిమాలు పొందుహక్కు కలదని లా వారిసి ఆస్తిఖానూను ప్రకారము సర్కారువారు అధికారము నిచ్చిరి.

తహస్సీలుదార్లబద్లీలు

ఈ క్రిందితహస్సీలుదార్లు మార్చబడియున్నారు —

౧ బషీరుద్దీను అహమదు సా॥ వేములవాడనుండి గుల్బర్గా నూరాబాదు

౨ ఖాజీముఈనుద్దీను సా॥ గంగాపూర్ నుండి మెదకు

౩ మిర్జాకలీముల్లాబేగు సా॥ దేవనుర్గ ,, ఔరంగాబాదు

౪ బషీరుఅహమదు సా॥ తాహద్‌లింగ్సుగూరు ,, మెదకు

౫ స అబూతురాబు సా॥ హుజూర్నగరు ,, వరంగలు

౬ నబీయుల్ హసన్ సా॥ భోనగిరి ,, ఔరంగాబాదు

౭ అహమదలి సా॥ సిద్దిపేట ,, వరంగల్లు

౮ పరమానందదాసు సా॥ షాఖాలు , గుల్బర్గా

౯ యస్ టి. వెంకటరామయ్యగారు ఈట్నూరు,, మెదకు

౧౦. జయాముద్దీను అహమదు సా॥ నిరసిల్ల ,, మెదకు

వీరు ఏయేతాలూకాలపై నియోగింపబడెదరో ముందు తెలియగలదు.

హాల్కా (వాప్) మెంబరు

పురపాలకసంఘము యొక్క ఎన్నికలలో (వాప్)హాల్కాసభ్యుడుగా నుండుటకై మహమ్మదు అబ్దుర్రహమాను సా॥ మనూరు పత్రికాధిపతిక పోటీపడవలసినదనియు, హాల్కా (బి) ఉపసభ్యత్వమును వదలుకొన్నారనియు, ఉస్మాని యా పట్టభద్రుల సంఘ కార్యదర్శి తెలుపుచున్నాడు

దలీలుల్లాషా గారికి ప్రభుత్వసహాయము

వారు బ్రతికియుండునంతకాలము గ్రాంటు (సహాయద్రవ్యము) జారియుంచుటకు ప్రధానమంత్రిగారి ఆజ్ఞ యైనది.

పురోద్యానమున క్రొత్తజంతువులు

“జిరాఫ్” అనువాని జతయొకటియు శ్రీబాలతుదా నిజతయొకటియు రెండునుకలిసి ఎనిమిదివేల ఆయిదువందల కల్దారు రూపాయలకు మననగరములోని ఉద్యానవనముకొరకు కొనబడినవి. అనగా సుమారు పదివేల హాలీరూపాయలు ఈ వినోదమునకై వ్యయమైనవి

జూబిలీహాల్ సిద్ధమగుచుండుట

మనప్రభువుగారి పరిపాలనాకాలము ౧౩౫౦ సం॥ కౌవచ్చినది కనుక ఈకాలము పూర్తికాగానే జూబిలీ (రజతోత్సవము) జరుగును. దీని స్మరణార్థము అప్పటికి సిద్ధమగుటకు జూబిలీహాలు అనుమందిరము “పబ్లికుపురోద్యానము” (బాగ ఆమ్మా) నందు కట్టబడుచున్నది

దోర్నకల్లు గ్రామక్షేమసంఘమునకు ప్రభుత్వ సహాయము

డోర్నకల్లులోనివిలేజి వెల్ఫేరు అసోసియేషను (గ్రామాభివర్ధసంఘము) నకు సహాయముగా సం॥ ౧౩౫౦ లు నాల్గుసంవత్సరములవరకు యిచ్చుటకు ప్రభుత్వమువారు అంగీకరించినారు.

సికింద్రాబాదులో ప్లేగు ప్రారంభము

పట్నములో ఆశ్రయము ఇయ్యవలదు

ప్లేగువ్యాధి కొన్నిప్రదేశములలో ముఖ్యముగా సికింద్రాబాదు ఘాసుమండిలో ఆరంభమైనది కనుక అచ్చటివారుగాని వ్యాధిగ్రస్తమైన ఇతరస్థలములవారుగాని హైద్రాబాదువచ్చినచో, వారు ప్లేగుటీకాలు తీయించుకొనినవారైయుండినతప్ప వారికి మననగరములో ఆశ్రయమియ్యకూడదనియు, ప్లేగుశాఖవారికి అనుటవ్యాధిగ్రస్తులను వైద్యశాలలో చేర్పించుటయందు తోడ్పడవలయునని యు ప్రాచ్యము యిచ్చిన హుకుముకు అనుబంధముగా క్రొత్తహుకుములు జారీఅయియున్నవి

మన వార్తాప్రకటనశాఖ (సిరస్తే మాలూమాతె ఆమ్మా) వారు అందరికి తెలియుటకై యొకప్రకటన చేసినారు దానిసారాంశము ఏమనగా:—

౧. సికింద్రాబాదు ఘాసుమండిలో ప్లేగు ఆరంభమైనది గనుక సికింద్రాబాదునుంచి వచ్చు బంధువులను, స్నేహితులను, హైదరాబాదువారు తమ యింటిలో స్థలమియ్యకూడదు

౨ సికింద్రాబాదులో వ్యవహారసంబంధములు కలిగి వచ్చుచు పోవుచునుండువారు ప్లేగుటీకాలు తీయించుకొనవలెను నారాయణగూడెములో ప్లేగుఆఫీసునందు ప్రతిదినము పగలు ౧౦గం॥నుండి ౪గం॥ వరకును అన్నిదవాఖానాలలో కార్యాలయములందు సమయముఅనుకూలము గా టీకాలు తీసెదరు

3 హైదరాబాదుకు వచ్చి నివసించుట అవసరముగానున్నట్టి సికింద్రాబాదు వాసులను యిచ్చట ఏదైన యింటిలో నివసించుటకు ముందు ౧౨ దినములు ఈ క్రింది ప్లేగు క్యాంపులో ఉంచబడును (౧) పంజగుట్ట క్యాంపు (౨) ముషీరాబాదుక్యాంపు దరఖాస్తులు నారాయణగూడెములోని ప్లేగుఆఫీసులో యిచ్చుకొనవలెను

ఈక్యాంపులలో రెండువారములకంటె ఎక్కువకాలము ఉండనియ్యరు

౪ రోగము వ్యాపించియున్న పోట్లలో నివసించువారు తమబట్టలను ప్రతిదినము రెండు గంటలవరకు ఆయినను ఎండలో పరచియుంచవలెను

౫ ఇంటిలో చచ్చిన ఎలుకలు కనుపడినచో ఆసంగతి నారాయణగూడెములో ఉన్న ప్లేగుదప్తరము (టెలిఫోను నంబరు ౬౭౬) కు వెంటనే తెలుపవలెను లేదా మొగల్పురాలోను, శంకరబాగులోను ఉంచబడిన పెక్షను ఆఫీసువారికి తెలియజేయవలయును

౬ ప్లేగు మహాకమానుండి ఎలుకలను విషప్రయోగములచేత చంపుచిమ్మముగాను, డిసిన్‌ఫెక్షను (ఇండ్లను పరిశుభ్రపరచుట) గురించియును ఏర్పాటులు చేయబడినవి

౭ ప్రక్కయింటివారు తమస్నేహితులను బంధువులను తమయింటికి తీసికొనివచ్చినట్లు తెలిసినచో వారు ఆసంగతి నారాయణగూడెములోని స్పెషలు ప్లేగు ఆఫీసరుకు తెలుపవలెను ఇట్లు తెలుపువారిపేరు బయటపెట్టము. వారిపేరు అద్భుగము

౮ ఇండ్లను, చుట్టుప్రక్కలను పరిశుభ్రముగా నుంచుకొనవలెను అక్కరకుమాలిన వస్తువులను పాతబట్టలను నిర్మూలము చేయవలెను, వ్యాధివచ్చినసంగతి స్పెషలు ప్లేగు ఆఫీసరుకుగాని సెక్షను ఆఫీసరుకుగాని, సఫాయి అమీనుకుగాని కోత్వాలి నాకోలోనైనగానిఎలుకలుపట్టువారికిగాని,సయిఫాయులాకొనాకరుకుగాని తెలుపవలెను

౯. ఖానిగివైద్యులు, హకీములు మొదలగువారు ప్లేగు రోగము తగిలినది అని అనుమానము తోచినవారిని గురించి స్పెషలుప్లేగు ఆఫీసరుకుగాని ప్లేగుశాఖయొక్క ఎవరైనా నోకరుకు దేదారునకుగాని వెంటనే తెలుపవలయును.

జూరీలు నిందితుని నేరస్థునిగ నిర్ణయించుట

రయీస్ బిన్ ఎవజ్ అను నిందితునిపైన ఖంజరుపోటు అనువానిని చంపినాడని నేరము స్థాపితమై సెషన్సుకు కమిటుయుండెను హైకోర్టులో నవాబు నాజర్ యార్ జంగు న్యాయమూర్తిగారివలన విచారించబడిన తరువాత న్యాయమూర్తిగారి వలన విచారింపబడిన తరువాత న్యాయమూర్తి జూరీ (పంచాయతీ దారు)లకు సాక్ష్యపు వివరములను తెలిపిరి తరువాత జూరీలు గదిలోనికివెళ్లి సమాలోచన జరిపివచ్చి “నిందితుడు నేరస్థుడే” యని ఏకగ్రీవముగా దెలిపిరి వకీళ్ళవాదన జరిగెను న్యాయమూర్తి నేరస్థునకు దేహాంతశిక్ష విధించెను

రెసిడెంటుగారి ప్రయాణము

గౌ. రెసిడెంటుగారు ౨౯ మెహరువారు పార్టీ (పరిజన) సహితముగా ఔరంగాబాదు వెళ్లెదరు అచ్చటనుండి అజంటా ఎల్లోరా గుహలను, చూచెదరు

గోలకొండ పత్రిక
(శ్రీముఖ సం॥ [illegible] ౧౦)
సోమవారము

ప్లేగు జాగ్రత్త !

దురదృష్టమువలన మరల ఈ సంవత్సరము సికింద్రాబాదు పట్టణములో గాస్మండిలో ప్లేగు ప్రారంభమైనది. మరియొక పుటలో మ. ఘ. వ. నిజాము ప్రభుత్వము వారి [illegible] నుండి మాకు చేరిన హెచ్చరిక యొకటి ప్రజల యుపయోగార్థమై ప్రకటింపబడియున్నది. హైద్రాబాదు నగరవాసులు అందరి మాటవల నన్నిటినీ వ్యాధయమును చెప్పుకొని ఆదరించినచో, మన ప్లేగునివారణ శాఖవారు మన నగరములోనికి ప్లేగు [illegible] అరికట్టగలరు.

ప్లేగు అడుగుపెట్టినచో, అనేక ఆటంకము లను తిరస్కరించి అతివేగముతో వ్యాపించును. కావున అది మన నగరములోనికి ప్రవేశించకుండునట్లు ముందే జాగ్రత్తపడుటకు ప్లేగునివారణ శాఖవారు తొందరపడుచున్నారు. వారికి నగరవాసులగు ప్రజలు అందరు ఏకమత్యముతో తోడ్పడినగాని వారి యత్నము విజయవంతము కాజాలదని ప్రతి పౌరుడును గ్రహించవలెను.

